

## మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

2

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక



# వడదెబ్బతో మహిళ మృతి



- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం తక్షణమే అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ ఒరుగంటి సైదులు)-ఏప్రిల్ 21

ప్రేమలమ్మ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డి అన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల ప్రేమలమ్మ  వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో వారు పండించిన వడ్లు ఎండపోసి, పనిచేస్తూ ఉండగా ఎండ దెబ్బ తాకి తాను అక్కడికక్కడే కుప్పకూలిపోయి మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితి తెలుసుకొని తీవ్ర దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. అదేవిధంగా తక్షణ మిగతా 2లో..



# భూభారతి చట్టం.. రైతుల చుట్టం..

- ధరణిలో రైతులు మోసపోయారు! • రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చరిత్రక మార్పు! • భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఏప్రిల్ 21:

భూభారతి చట్టం రైతుల చుట్టం ధరల్లో రైతులు మోసపోయారు, రైతుల మేలు కోసం ప్రజాపాలనను చరిత్రక మార్పు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల అన్ని భూ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం  మండల కేంద్రంలో గల రైతు వేదిక ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రికార్డ్ పథకం (భూభారతి చట్టం రికార్డు ఆఫ్ రైట్స్ ఆర్‌వోఆర్)పై అవగాహన సదస్సులో ముఖ్య అతిథి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. భూ కబ్జాలు, అక్రమాలు, మిగతా 2లో..





# వడదెబ్బతో మహిళ మృతి

(మొదటి పేజీ తరువాయి..)

ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దీంతోపాటు వెంటనే సంబంధిత రెవెన్యూ పోలీస్ అధికారులతో మాట్లాడడంతో పాటు మహబూబాద్ డిఎంహెచ్ఓ తో కూడా మాట్లాడి పోస్టుమార్టం వెంటనే చేపించి పంపించవలసిందిగా కోరారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ అకస్మాత్తుగా చనిపోయిన వ్యక్తి పట్ల సంఘీభావం తెలుపుతూ తప్పకుండా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే ద్వారా సంబంధిత మంత్రుల ద్వారా చర్చించి వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఎక్స్రేషియా వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తొర్రూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రామచంద్రయ్య, చర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి , కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కందాడి అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమాన్ల దేవేందర్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి తో పాటు వివిధ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టం.. రైతుల చుట్టం

(మొదటి పేజీ తరువాయి..)




వివాదాలు తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రికగా భూ భారతి నిలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా భూమి వివరాలను అధికారులు చేపడుతున్న సర్వేల్లో సరిగ్గా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం రైతుల భవిష్యత్తు కోసమేనని అన్నారు. ఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై, వారి సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు గ్రామస్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో రాములు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

- జయప్రదం చేయండి
- మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి
- 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి
- మోడీ తెచ్చిన నూతన నాలుగు లేబర్ కోడ్ కార్మిక చట్టాలను రద్దు చేయాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 21:

అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో వచ్చే నెల మే 20వ తేదీన జరిగేదేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడిచిపోతున్న కార్మికులకు వరగబెట్టింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తూ ఉన్న చట్టాలను కాలరాయడమే తప్ప మరొకటి కాదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే ఉన్న చట్టాలు అమలు కాక రోజువారి పోరాటాలు చేస్తే పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ కొత్త చట్టాలను తీస్తూ ప్రశ్నించేటటువంటి తత్వం లేకుండా సంఘటితమై ఐక్యంగా పోరాటం చేయడానికి సంఘమే పెట్టుకునే హక్కు లేకుండా చేస్తున్న మోడీని ఈ సమ్మె దిమ్మ తిరిగిపోయేలా సమాధానం చెప్పాలని కార్మికులను వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలో ఉండే అసంఘటితరంగా, సంఘటితరంగా కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం చేస్తూ బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరణ చేస్తూ భవిష్యత్ తరానికి బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ లేకుండా చేయడమేనని వారు అన్నారు కార్మికులకు రెగ్యులర్ చేయాలి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి తోటి ప్రభుత్వ ఉద్యోగులతో సమాన గౌరవమైన వేతనము మర్యాదలు పొందే విధంగా పాలకులు వారి యొక్క పరిపాలన కొనసాగిస్తూ కార్మికులకు చట్టాల రూపంలో మేలు జరిగే విధంగా పాలన కొనసాగించాలి మోడీ గారు కానీ వాటికి విరుద్ధంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం కొనసాగుతుంది ఇది చాలా దుర్మార్గం దీన్ని తీవ్రంగా ఖండించాలి రాబోయే కాలంలో ఐక్య సంఘటనలు పోరాటాలతో ఈ దేశంలో ఉండే 50 కోట్ల మంది కార్మికులను చైతన్య పరుస్తూ నరేంద్ర మోడీకి సరైన సమాధానం చెప్పే సమయం వస్తది అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి పర్వతాలు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ పట్టణ కార్యదర్శి బి రాములు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మధు సురేష్ మున్సిపల్ కార్మికులు సాయిలు వెంకటయ్య రమేషు హరీష్, వెంకటమ్మ బాలమ్మ సుభద్రమ్మ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యం
- ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఏప్రిల్ 21:

మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, ఆడబిడ్డల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, సన్న బియ్యం, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే వంట గ్యాస్ వంటి పథకాలు ఎన్నో మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలే ముందుండి కాంగ్రెస్ ప్రతినిధులను గెలిపించాలని కోరారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని, వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మహి ళా కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించా లని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం లో మహిళ ఎమ్మెల్యేగా ఉందని, మహిళలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,మాజీ కౌన్సిలర్ దొంగరి రేవతి,మహిళ గ్రామ, పట్టణ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం - 2025



## అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం పక్కాగా న్యాయం

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 21

భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ - 2025, చట్టంన్నారు జిల్లా కలెక్టర్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు సోమవారం కొత్త గూడ, గంగారం మండలల కేంద్రం రైతువేదిక లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్లు రమాదేవి,సత్యనారాణ, ఎంపిడిఓలు రవీంద్రప్రసాద్ బి.అప్పారావు, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు, ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు జారీ చేయడం జరిగిందని, రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు,

పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం సూచించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కలెక్టర్ స్థాయి లలో ఇప్పుడు వర్తిస్తుందని రైతులు ఎలాంటి భూ సమస్యలకైనా అప్పీల్ ద్వారా హక్కును పొంది స్వేచ్ఛ రైతులకు ప్రజలకు ఉంటుందని అన్నారు,

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని,

ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని, కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేకపోయేసరికి భూ సమస్యలను అలానే వదిలివేసారని, గుర్తుకు చేశారు,

ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని, (జీపిఓ) గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం,

ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టంన్నారు,



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ భూక్య రవి రాథోడ్

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 21

సోమవారం కంబాలపల్లి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హాజరు పట్టికలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.. అంతేకాకుండా వేసవికాలం దృష్ట్యా ప్రతి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో ఓఆర్ఎస్ కార్నర్ లను ఏర్పాటు చేసి వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పించాల్సిందిగా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీల నమోదును సకాలంలో చేయాలని, వ్యాధి నిరోధక టీకాలను 100% పూర్తి చేయించాలని, అసంక్రమణ వ్యాధులు స్క్రీనింగును పూర్తి చేసి క్రమం తప్పకుండా మందులను వాడించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాగర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు రాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మేరీ ఎంపిహెచ్ఈఓ నరేష్ సూపర్వైజర్లు చక్రి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు

## కాంగ్రెస్ లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఝాన్సీ రెడ్డి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 21



ప్రజా ప్రభుత్వ సంక్షేమ ప్రభుత్వనికి ఆకర్శితులై మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దేశగాని భిక్షపతి రిటైర్డ్ పోస్ట్ మాస్టర్, కె.కొండల్ రెడ్డి,ఎండి యూసుఫ్,దీకొండ విష్ణు వర్ధన్ లు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ లో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బి నాయకులు, కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు కనుకుంట్ల కుమార్, మాజీ ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, మాజీ వార్డు సభ్యులు బందు వెంకన్న, నాయకులు మాలోత్ యాకూబ్, దీకొండ సుధాకర్, జాటోత్ రాంలాల్, వడ్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక వికాసానికి దోహదం

## తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 21



క్రీడలు మనో వికాసానికి దోహదం చేసి శారీరక దృఢత్వానికి తోడ్పడుతాయని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా కీ.శే అనుమాండ్ల మాధవ రెడ్డి జ్ఞాపకార్థం వారి మనవడైన అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్సవాల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయని, శారీరక మనో వికాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థులందరూ కూడా క్రీడల పైన దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రీడలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు ప్రారంభించినట్లు తెలిపారు. ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గౌడిశాల నగేష్ అధ్యక్షతన ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. తిరుపతి రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిని రఘునాథపల్లి, ద్వితీయ మేడారం తృతీయ కొత్తగూడ,చతుర్ధ బహుమతిని తాడ్వాయి క్రీడాకారులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,సూరం ఉపేందర్ రెడ్డి, కొండం జనార్దన్, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ,వాలీబాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్కాల ఆది రెడ్డి, నరెడ్ల శ్రీధర్,ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు దేవులపల్లి శంకర్, కారంపూడి సురేష్,రామచేంద్రం, నవీన్, సతీష్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాతో ఒప్పందం భారత వ్యవసాయ రంగానికి ఉరితాడు లాంటిది

### వామపక్ష పార్టీల నాయకులు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 21**




భారత్, అమెరికా స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయ రంగానికి, పాడి పరిశ్రమ, మత్స్య రంగానికి నష్టం చేసే ఒప్పందాలు చేసుకుంటే ఈ భారత రైతాంగానికి ఉరితాళ్ళుగా మారుతాయి అని కిసాన్ సంయుక్త మోర్చా నాయకులు ముంజంపల్లి వీరన్న, ఎండి యాకుబ్, ఊడుగుల లింగయ్య ఆలకుంట్ల సాయిలు అన్నారు. సోమవారం రోజు తొర్రూర్ మండల కేంద్రం గాంధీ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛ మార్కెట్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ భారత్ రాకకు వ్యతిరేకంగా తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. అమెరికాతో భారతదేశ ఒప్పందాలకు దేశ వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పి మోడీ దేశద్రోహానికి పాల్పడుతున్నాడని వారు ఆరోపించారు. ఇప్పటికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న భారత వ్యవసాయ రంగం ముఖ్యంగా ఆహార ఉత్పత్తులు పాలు చేపలు తదితర వృత్తుల్లో కోట్లాదిమంది జీవిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటే ఒక కలం పోటుతో వారి బతుకుల్లో నిప్పు లు పోస్తున్న మోడీ కుహనా దేశభక్తిని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని అన్నారు. గతంలో ఢిల్లీ మహానగరంలో రైతాంగం 13 నెలలు ఆందోళన చేసి మోడీ మెడలు వంచిన చారిత్రాత్మక పోరాటాన్ని మరిచిపోరాదని వారు గుర్తు చేశారు. భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులను కాలరాస్తూ ప్రజల ఆహార భద్రత ప్రమాదంలో పడవేస్తే చూస్తూ దేశ ప్రజలు సహించరని హెచ్చరించారు. అమెరికా ఉపాధ్యక్షుడితో నేడు సంతకం చేయబోతున్న పొందాలని ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు చిన్న వృత్తులు కార్మికులు అన్ని రంగాల ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్కేఎం నాయకులు బొల్లం అశోక్ ,జమ్ముల శ్రీను, ఏకాంతం, వల్లపు సాయిలు, గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య, యాకుబ్, నాగరబోయిన సంపత్, అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వక్ఫ్ ముస్లిం సోదరులకు మద్దతు గా సిపిఎం

### హిందూ ముస్లిం బాయ్ బాయ్ అంటూ నినాదలతో హెూరెత్తిన మానుకోట భారీ ర్యాలీ

**నేటి పోకస్ న్యూస్ ఏప్రిల్ 21**



సోమవారం మహబూబాబాద్ పట్టణంలో వక్ఫ్ చట్ట సవరణను నిరసిస్తూ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో సవరణ చట్టాన్ని వ్యతిరేకిద్దాం రాజ్యాంగ పరిరక్షణను నడిపిద్దాం భారత ముస్లింల ఆస్తిత్వాన్ని ప్రశ్నార్ధకంగా మారుస్తూ కేంద్రం చట్టసభల్లో తన బలాన్ని ఉపయోగించి ఆమోదింప చేసుకున్న చట్ట సవరణ వ్యతిరేక తక్షణమే ఉపసర్మించుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి దుడ్డెలా రాముమూర్తి.పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య. ఎండి రజాక్. హేమ నాయక్. కుమ్మరి కుంట్ల నాగన్న. బానోతు వెంకన్న. మందుల మహేందర్. శ్రీనివాస్. తజ్జు. %ాఖీ×% జిల్లా ఉపాధ్యక్షులు బానోతు సింహాద్రి. మాట్టే నరేష్. నగరబోయిన సింహాద్రి రషీద్. ముఖరంజాన్. పాషా పాల్గున్నారు.

### పాలకుర్తి మండలకేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా

**పాలకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 21**



ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్,బిఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొనగా సోమవారం పాలకుర్తి మండలకేంద్రంలోని బృందవన్ గార్డెన్ నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మల్టీ నేషనల్ కంపెనీలు సహా మొత్తం 100 వివిధ కంపెనీలు పాల్గొనగా 5000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవకాశాలు ఉండగా ఆయా ఉద్యోగాల కోసం వేలాదిగా ఉద్యోగార్థులు తరలివచ్చారు. కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాల ఉద్యోగార్థులకు ఈ మేళా నిర్వహించగా, ఆయా మండలాల నుంచేగాక, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వేలాదిగా యువతీ యువకులు తరలి వచ్చి, ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. వాళ్ళందరికీ ఆయా కంపెనీల ప్రతినిధులు ఓపికగా ఇంటర్వ్యూలు చేశారు. వారి అర్హతలు, ఇంటర్వ్యూలను ఎదుర్కొన్న తీరుతెన్నులు, అవకాశాలను బట్టి అనేక మందికి ఈ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, తీగల దయాకర్, ఈదురి ఐలయ్య, నర్సింహ నాయక్, మాజీ జడ్పీటీసీలు పస్నూరి శ్రీనివాస్, పల్లా సుందర్ రాం రెడ్డి, మంగళపల్లి శ్రీనివాస్, సుధీర్, మాజీ ఎంపిపిలు నల్లా నాగిరెడ్డి, బస్వ మల్లేష్, మాజీ %+జజ% చైర్మన్ గాంధీ నాయక్, %ఖ్షుఎం% చైర్మన్ అశోక్ రెడ్డి, కారుపోతుల వేణు, ముస్కు రాంబాబు, ఎన్నమనేని శ్రీనివాస్, సంజయ్, మాచర్ల ఎల్లయ్య, చింత రవి, తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు మృతి

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 21**

నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలకపల్లి ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాపిశెట్టి శ్రీనివాసులు దుర్మరణం చెందాడు ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగితే అచ్చంపేట మండల కిందానికి చెందిన శ్రీనివాసులు తెలకపల్లి ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంతో సోమవారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు సొంత కారులో వెళుతున్నారు ఈ క్రమంలో వెల్దండ సమీపంలో కారు కలవడం వేగంగా ఢీకొంది ఈ ఘటనలో శ్రీనివాసులకు గాయాలు అవడంతో గమనించిన స్థానికులు అంబులెన్స్ లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కానీ ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నాలు చేసినా విఫలమయ్యారు ఈ నెలాఖరులో 10 విరమణ చేయవలసి ఉండగా వేసవి సెలవులు కారణంగా ఈనెల 17న ప్రాతశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో పదవి విరమణ కార్యక్రమం జరుపుకున్నారు ప్రస్తుతం విధులకు హాజరు కావడానికి వస్తు ప్రధానోపాధ్యాయులు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో నాగర్కర్నూల్ డిఓ రమేష్ పలువురు ఉపాధ్యాయులు కల్వకుర్తి ఆసుపత్రికి చేరుకొని నివాళులర్పించారు మృతునికి భార్య కూతురు ఉన్నారు ఈ మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# హాలో ఆటో డ్రైవర్.. చలో వరంగల్

### వరంగల్ సభను జయప్రదం చేయండి

### ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**



ఈనెల 27 న వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ విజయవంతం చేయాలని ఉద్దేశంతో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య ఆధ్వర్యంలో నాచారం వైజయంతి థియేటర్ నుండి హెచ్ఎంటి నగర్ కమాన్ వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులను ఉద్దేశించి మారే మాట్లాడుతూ,"కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు. ఉపాధి కోసం ఇబ్బంది ఎదుర్కొంటూ ఎంతో మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తిరిగి కెసిఆర్ పాలన రావాలంటే ఆటో కార్మికులు పెద్ద ఎత్తున వరంగల్ సభకు కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాతం రమేష్, హమ్మద్ బాయ్, వెంకటేష్, రమేష్ కుమార్, ఆజార్, గోపాల్, గంగారపు ఎల్లయ్య, ఎర్రం శ్రీనివాస్, రామాంజనేయులు, సిహెచ్ సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.